# తెలంగాణ సదస్సు నిర్వహించి.. ఉద్యమానికి మద్దతు తెలిపి

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

(అక్టోబర్ 02 తరువాయి)

**49. కింది వాక్యాలను పరిశీలించండి?**
1. తెలంగాణ జనసభకు అధ్యక్షుడిగా సత్య నారాయణ (స్టేట్ అడ్వైజర్ పత్రిక సంపాదకుడు)ను ఎన్నుకున్నారు
2. 1985, ఫిబ్రవరి 27న వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ సభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు డిమాండ్ చేశారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** తెలంగాణ జనసభ – 1985
- 1985, ఫిబ్రవరి 27న వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ సభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు డిమాండ్ చేశారు
- 1983లో ఏర్పడిన తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్, 1984లో ఏర్పడిన తెలంగాణ పార్టీలను విలీనం చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించడానికి 1985, ఫిబ్రవరి 27న తెలంగాణ జనసభను ఏర్పాటు చేశారు. తెలంగాణ జనసభకు అధ్యక్షుడిగా సత్యనారాయణ (స్టేట్ ఎడ్వయిజర్ పత్రిక సంపాదికుడు)ను ఎన్నుకున్నారు.

**50. 1985, ఫిబ్రవరి 27న ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగింది యదార్థమే, ఆ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైంది అని ఏ సభలో ప్రస్తావించారు?**
ఎ) సిద్దిపేట సభ బి) సంగారెడ్డి సభ
సి) కరీంనగర్ సభ డి) నిజామాబాద్ సభ

**జవాబు : ఎ**

**వివరణ –** సిద్దిపేట సభ 1985, ఫిబ్రవరి 27
- 1985, ఫిబ్రవరి 27న ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగింది యదార్థమే, ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైంది అని ప్రస్తావించారు.

**51. ఎవరి మాటలతో ప్రభావితమైన టీ ప్రభాకర్, జయశంకర్, కేశవరావ్ జాదవ్‌తో చర్చించి 1986లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను ప్రారంభించారు?**
ఎ) ఇ.వి. పద్మనాభం బి) ఎన్‌టీ రామారావు
సి) రాజీవ్ గాంధీ డి) చంద్రశేఖర్

**జవాబు : ఎ**

**వివరణ –** తెలంగాణ ఇన్ఫర్మేషన్ సెంటర్ – 1986
- తెలంగాణకు జరిగిన అన్యాయాలను ఇ.వి. పద్మనాభం ఫ్లాష్ అండ్ ఫెలోమెన్ పత్రిక ద్వారా ప్రచురించేవారు. ఈ పత్రికను టీ ప్రభాకర్ నాట్యకళా ప్రెస్‌లో ప్రచురించేవారు. ఇ.వి. పద్మనాభం మాటలతో ప్రభావితమైన టీ ప్రభాకర్ ప్రొ. జయశంకర్, కేశవరావ్ జాదవ్‌తో చర్చించి 1986లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఈ సంస్థ 1988లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్‌గా మారింది.



**52. తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలతో తెలంగాణ లెజిస్లేచర్ ఫోరాన్ని ఎవరు ఏర్పాటు చేశారు?**
ఎ) వెలిచల జగపతి రావు
బి) కే జానారెడ్డి సి) రఘువీరారెడ్డి
డి) భూపతి కృష్ణమూర్తి **జవాబు : ఎ**

**వివరణ –** 1990లో వెలిచల జగపతిరావు వివిధ పార్టీలకు చెందిన 100 మందికి పైగా తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలతో తెలంగాణ లెజిస్లేచర్ ఫోరంను ఏర్పాటు చేశారు

**53. కాకతి అనే పేరుతో చిన్న పుస్తకం ఎవరు వెలువరించారు?**
ఎ) సామిడి జగన్ బి) కేశవరావు జాదవ్
సి) భూపతి కృష్ణమూర్తి
డి) దాసరి నారాయణ **జవాబు : ఎ**

**వివరణ –** కొత్తిరెడ్డి మనోహర్ రెడ్డి ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విద్యార్థి. ఉదయం పత్రికలో జర్నలిస్ట్‌గా పని చేస్తున్న సామిడి జగన్ రెడ్డి టీఎస్ఎల్‌వోలో చురుగ్గా పాల్గొంటూ కాకతి అనే పేరుతో చిన్న పుస్తకం వెలువరిచారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో అక్రమంగా అడ్మిషన్స్ పొందడానికి వచ్చిన ఆంధ్ర విద్యార్థులను కొట్టి, వారి సర్టిఫికెట్లను చించేశారు.
- 1991–92 సం.లో తెలంగాణ స్టూడెంట్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎల్‌వో) పీజీ సిలబస్‌లో తెలంగాణ చరిత్ర, సాహిత్యాలను చేర్చాలని డిమాండ్ చేశారు. ఎం.ఎ. తెలుగులో వట్టికోట అళ్వార్ స్వామి రచించిన ప్రజల మనిషి నవలను తప్పక చేర్చాలని డిమాండ్ చేశారు.
- 1992, నవంబర్ 1న టీఎస్ఎల్‌వో ఆధ్వర్యంలో నిజాం కాలేజీ నుంచి గన్‌పార్క్ వరకు రాష్ట్ర అవతరణ దినానికి నిరసనగా ప్రదర్శన చేశారు.
- 1993, ఏప్రిల్ 3, 4 తేదీల్లో టీఎస్ఎల్‌వో విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో రెండు రోజులు తెలంగాణ సదస్సు నిర్వహించింది.
- ఈ సదస్సులో నరేంద్ర మోహన్, జార్జి ఫెర్నాండెజ్ వంటి జాతీయ నాయకులు పాల్గొని తెలంగాణ విద్యార్థుల ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

**54. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. జలగం వెంగళరావు ఏపీ ముఖ్యమంత్రిగా 1973, డిసెంబర్ 10న నియమితులయ్యారు
2. తెలుగుజాతి భావన ప్రాతిపదికగా ప్రపంచ తెలుగు మహాసభలు తొలిసారి విజయవాడలో నిర్వహించారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : 1**

**వివరణ –** జలగం వెంగళ రావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1973, డిసెంబర్ 10న నియమితులయ్యారు. ఇతను కృష్ణా జిల్లా నుంచి ఖమ్మం జిల్లాకు వలస వచ్చిన వ్యక్తి.
- 1975, ఏప్రిల్ 12–18వ తేదీల్లో జలగం వెంగళరావు ప్రభుత్వం తెలుగుజాతి భావన ప్రాతిపదికగా ప్రపంచ తెలుగు మహాసభలు తొలిసారి హైదరాబాద్‌లో నిర్వహించింది.

**55. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలుగుజాతికి వన్నెతెచ్చిన మహనీయులు అని చెప్పి 34 మంది విగ్రహాలను ఎన్‌టీఆర్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించారు
2. కేవలం 10 మాత్రమే తెలంగాణ వారివి. ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీ, జాషువా విగ్రహాల వరుసలో దాశరథి రంగాచార్యునికి చోటు లేకుండా పోయింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ –** తెలంగాణకు చెందిన దాశరథి కృష్ణమాచార్య ఆస్థాన కవి స్థానం నుంచి తొలగించారు. తెలుగుజాతికి వన్నెతెచ్చిన మహనీయులు అని చెప్పి 32 మంది విగ్రహాలను ఎన్‌టీ ఆర్ ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించారు.
- అందులో కేవలం 8 మంది మాత్రమే తెలంగాణ వారు. ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీ, జాషువా విగ్రహాల వరుసలో దాశరథి రంగాచార్యునికి చోటు లేకుండా పోయింది.
- ఆంధ్రాలో రంపచోడవరం తిరుగుబాటుకు నాయకత్వం వహించిన అల్లూరి సీతారామరాజు విగ్రహం పెట్టారు కానీ 1857 సిపాయిల తిరుగుబాటులో ప్రముఖపాత్ర వహించిన తుర్రెబాజ్‌ఖాన్ విగ్రహం పెట్టలేదు.

**56. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ఎన్‌టీ రామారావు ప్రభుత్వం వారుణి – వాహిని అనే ప్యాకెట్ల ద్వారా సారా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది
2. గ్రామాల్లో రైతు కూలీ సంఘం ఎక్సైజ్ కాంట్రాక్టర్లపై సంఘ బహిష్కరణ చేసింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 1983కు ముందు తెలంగాణలో ఏ పండుగకు సారాతాగే అలవాటు ఉండేది. ఎన్‌టీఆర్ ప్రభుత్వం వారుణి – వాహిని అనే ప్యాకెట్ల ద్వారా సారా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. వారుణి – వాహినిలో పల్లెపల్లెలో పోలీసులు రక్షణతో ప్రభుత్వమే సారా దుకాణాలు ప్రారంభించడంతో సారా తాగడం రోజు వారి అలవాటుగా మారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. వారుణి – వాహిని కార్యక్రమానికి వ్యతిరేకంగా తెలంగాణలో రైతు కూలీ సంఘం అనేక పోరాటాలు చేసింది. గ్రామాల్లో రైతు కూలీ సంఘం ఎక్సైజ్ కాంట్రాక్టర్లపై సంఘ బహిష్కరణ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున గండిపడటంతో రైతు కూలీ సంఘంపై తీవ్రమైన నిర్బంధాన్ని మోపింది.

**57. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1970లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎకరానికి రూ.100 చొప్పున 1370 ఎకరాల భూమిని హైదరాబాద్ హౌజ్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చింది
2. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ (ఆసియాలోనే అతిపెద్దది)

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 1970లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎకరానికి రూ.100 చొప్పున 1370 ఎకరాల భూమిని హైదరాబాద్ హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చింది. దీని తర్వాత హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డ్ ఏర్పాటు అధికమయ్యాయి.
- కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆసియాలోనే అతిపెద్దది, మౌలాలీ హౌసింగ్ కాలనీ, భరత్‌నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ.

**58. 'అనగనగా ఒక రాకుమారుడు' అనేది ఎవరి స్వీయచరిత్ర?**
ఎ) కాంతా రావు బి) ప్రభాకర్ రెడ్డి
సి) చందాలకేశవ డి) పైడి జయరాజ్

**జవాబు : ఎ**

**వివరణ –** కాంతారావు స్వీయ చరిత్ర – అనగనగా ఒక రాకుమారుడు. కాంతారావు కుమారుడు రాజా 'సుడిగుండాలు' అనే సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి రాజాకు ఉత్తమ బాల నటుడి అవార్డు లభించింది.

**59. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలితెలుగు టాకీ చిత్రం భక్త ప్రహ్లాద
2. చందాలకేశవ దాసు శ్రీకృష్ణ తులాభారం నాటకంలో రచించిన భలే మంచి చౌక బేరం, ఇది సమయం మించినన్ దొరుకదు అనే పాట ప్రఖ్యాతి గాంచింది.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** తొలి తెలుగు టాకీ చిత్రం అయిన భక్త ప్రహ్లాదలో దర్శకుడు హెచ్‌ఎం రెడ్డి కోరిక మేరకు తనయా ఇటులన్ తగదురా బాలకా అనే తొలి తెలుగు చలనచిత్ర గీతాన్ని రచించాడు.
- భక్తప్రహ్లాద, కనక తార, రాధాకృష్ణ, తులాభారం, సతీసక్కుబాయి, లంకాదహనం వంటి సినిమాలకు పాటలు రాశాడు.
- శ్రీకృష్ణ తులాభారం నాటకంలో రచించిన భలే మంచి చౌక బేరం, ఇది సమయం మించినన్ దొరుకదు అనే పాట ప్రఖ్యాతిచెందింది.

**60. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. టబు 1980లో బజార్ అనేచిత్రంలో బాలనటిగా పాత్ర పోషించింది.
2. టబు కథానాయికగా 'రూప్‌కి రాణీ చోరోం క రాజా ప్రేమ్'లో నటించింది.
3. తెలుగులో మొదటి సినిమా కూలీ నెంబర్ 1 (1987), మాచిస్ చిత్రం టబుకి ఉత్తమ నటిగా టబుకి జాతీయ పురస్కారాన్ని తెచ్చింది
4. భారత ప్రభుత్వం టబును పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 4 సరైనది
సి) 3 సరైనవి డి) 1, 2, 3, 4

**జవాబు : డి**

**వివరణ –** టబు (తబుస్సుమ్ హష్మి) 1971లో హైదరాబాద్‌లో జన్మించింది. 1980లో బజార్ అనే చిత్రంలో బాలనటిగా పాత్ర పోషించింది. టబు తొలిసారి కథానాయికగా 'రూప్‌కి రాణీ చోరోం క రాజా ప్రేమ్'లో నటించింది. తెలుగులో మొదటి సినిమా కూలీ నెంబర్ 1 (1987 దగ్గుబాటి వెంకటేష్ హీరో), మాచిస్ చిత్రం ఉత్తమ నటిగా టబుకి జాతీయ పురస్కారాన్ని తెచ్చిపెట్టింది. 'చీనీకమ్' కూడా అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ చూరగొంది. భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



విద్య, ఉద్యోగ సమాచారం

## హాల్‌లో...

**బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 44
- **పోస్టులు:** డిప్యూటీ జనరల్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, ఆఫీసర్
- **విభాగాలు:** ఫైనాన్స్, ఫైర్, హెచ్‌ఆర్, పీఆర్ అండ్ మీడియా కమ్యూనికేషన్, కంపెనీ సెక్రటరీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 30
- **వెబ్‌సైట్:** https://hal-india.co.in

## సెస్‌లో...

**హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న కింది పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) నోటిఫికేషన్ విడుదల చేసింది.**
- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** ప్రోగ్రామ్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అటెండర్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 21
- **వెబ్‌సైట్:** http://https//cess.ac.in

## కెనరా బ్యాంక్‌లో...

**కెనరా బ్యాంక్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** కంపెనీ సెక్రటరీ (ఎంఎంజీఎస్–2, 3)
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో ఎల్ఎల్‌బీ, సీఏ/ఐసీఏడబ్ల్యూ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 20
- **వెబ్‌సైట్:** http://https//canarabank.com


ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఔరంగజేబ్ కాలంలో బెంగాల్ గవర్నర్‌గా ఎవరు నియమితులయ్యారు?

గ్రూప్స్ ప్రత్యేకం
ఆధునిక భారతదేశ చరిత్ర

ఆగస్టు 21 తరువాయి



**90. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
1. భారతదేశంలో బ్రిటిష్, ఫ్రెంచ్ వారి మధ్య వ్యాపార ఆధిపత్యం కోసం జరిగిన మూడు యుద్ధాలను ఆంగ్లో – ఫ్రెంచ్/కర్ణాటక/దక్కన్ యుద్ధాలు అంటారు
2. మొదటి కర్ణాటక యుద్ధం జరిగిన సమయం 1744–48 మధ్య కాలం
3. దక్కన్ సుభాల్లో కర్ణాటక సర్కార్ చాలా సారవంతమైనది. దీని కోసం జరిగిన అంతర్ యుద్ధాలు కర్ణాటక యుద్ధాలకు కారణం అయ్యాయి.

ఎ) 1 బి) 1, 2, 3
సి) 2 డి) 3

**91. భారతదేశంలో బ్రిటిష్‌వారు అధికారాన్ని స్థాపించిన తొలి రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) తమిళనాడు
సి) బెంగాళ్ డి) మహారాష్ట్ర

**92. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) –** భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చిన పోర్చుగీస్, డచ్ దేశాలు బ్రిటిష్, ఫ్రెంచ్ వారి నుంచి వచ్చిన పోటీని ఎదుర్కోలేక నిష్క్రమించాయి
**కారణం (ఆర్) –** దక్కన్‌లో తమ ఆధిపత్యం నిరూపించుకోవడానికి ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలు దక్కన్ రాజ్య వారసత్వ తగాదాల్లో తలదూర్చిన కారణంగా కర్ణాటక యుద్ధాలు జరిగాయి

ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**93. కర్ణాటక యుద్ధాలకు సంబంధించి కింది అంశాలను జతపరచండి.**
1. మొదటి కర్ణాటక యుద్ధం — ఎ. పాండిచ్చేరి సంధి
2. రెండో కర్ణాటక యుద్ధం — బి. (aixla)ఎక్స్‌లా చాపెల్ సంధి
3. మూడో కర్ణాటక యుద్ధం — సి. పారిస్ సంధి

ఎ) 1–ఎ, 2–బి, 3–సి
బి) 1–బి, 2–ఎ, 3–సి
సి) 1–బి, 2–సి, 3–ఎ
డి) 1–సి, 2–బి, 3–ఎ

**94. ఆర్కాట్ వీరుడు అని ఎవరికి బిరుదు ఉంది?**
ఎ) డూప్లే బి) బార్నెట్
సి) రాబర్ట్ క్లైవ్ డి) బుస్సీ

**95. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) –** 754 డూప్లే స్థానంలో నియమితుడైన ఫ్రెంచ్ గవర్నర్ గోడెహ్యూ బ్రిటిష్ వారితో పాండిచ్చేరి ఒప్పందం చేసుకుని రెండో కర్ణాటక యుద్ధానికి స్వస్తి పలికారు.
**కారణం (ఆర్) –** రెండో కర్ణాటక యుద్ధ కాలంలో ఫ్రెంచ్ వారు బ్రిటిష్ చేతిలో వరుసగా ఓడిపోయారు. భారత్‌లోని ఫ్రెంచ్ గవర్నర్ డూప్లేను ఫ్రెంచి ప్రభుత్వం వెనక్కి పిలిపించి అతని స్థానంలో గోడెహ్యూను నియమించింది

ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**96. వాలాజా అనిపేరు పొందిన కర్ణాటక నవాబు ఎవరు?**
ఎ) అన్వరుద్దీన్ బి) మహ్మద్ అలీ
సి) సలాబత్ జంగ్ డి) ముజఫర్ జంగ్

**97. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.**
1. అమెరికాపై ఆధిపత్యం కోసం ఐరోపా, ఇంగ్లండ్, ఫ్రాన్స్‌ల మధ్య సప్తవర్ష సంగ్రామం కారణంగా భారతదేశంలో మూడో కర్ణాటక యుద్ధం ప్రారంభమైంది
2. 1763లో పారిస్ ఒప్పందంతో సప్తవర్ష యుద్ధాలు ఐరోపాలో అంతమయ్యాయి. దాని ప్రకారం భారతదేశంలో కూడా మూడో కర్ణాటక యుద్ధం ముగిసింది
3. మూడో కర్ణాటక యుద్ధ కాలంలో భారతదేశంలో ఫ్రెంచ్ గవర్నర్‌గా రాబర్ట్ క్లైవ్ పనిచేశారు

ఎ) 1 బి) 2
సి) 3 డి) 1, 2

**98. మొదటి కర్ణాటక యుద్ధంలో భాగంగా జరిగిన యుద్ధం ఏది?**
ఎ) వందవాసి యుద్ధం
బి) దామల చెరువు యుద్ధం
సి) బక్సార్ యుద్ధం
డి) సాంథోయ్/అడయార్ యుద్ధం

**99. 'ఎక్స్ లా చాపెల్' అనేది?**
ఎ) ఫ్రాన్స్‌లోని ఒక పట్టణం
బి) ఇంగ్లండ్‌లో ఒక పట్టణం
సి) ఫ్రాన్స్ రాజ భవంతి
డి) ఇంగ్లండ్ ప్రధాని అధికార నివాసం

**100. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. బెంగాల్ మొదటి గవర్నర్ జనరల్ రాబర్ట్ క్లైవ్
2. భారతదేశ మొదటి గవర్నర్ జనరల్ విలియం బెంటిక్
3. దేశంలో బ్రిటిష్ ఆక్రమించిన తొలి రాష్ట్రం బెంగాల్

**పై వాక్యాల్లో సరికానివి గుర్తించండి.**
ఎ) 1 బి) 2
సి) 3 డి) 2, 3

**101. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** ఆంగ్లేయులు 1757 – 1856 మధ్య భారతదేశంలో సుమారు 500లకు పైగా రాజ్యాలను, సంస్థానాలను జయించి బలమైన బ్రిటన్ సామ్రాజ్యాన్ని స్థాపించగలిగారు
**కారణం (ఆర్) :** భారతదేశం పెద్దదే అయినా వందలాది చిన్న రాజ్యాలు వాటి రాజులు/పాలకుల మధ్య సఖ్యత లోపించి అంతఃకలహాలతో కొట్టుమిట్టాడుతూ ఉండేది. తీవ్రమైన ఈ రాజకీయ అస్థిరతను అవకాశంగా తీసుకొని బ్రిటిష్ వారు భారతదేశాన్ని సులువుగా తమ అధీనంలోకి తీసుకోగలిగారు

ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**102. బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పటి నుంచి భారతదేశాన్ని నేరుగా పాలించడం ప్రారంభించింది?**
ఎ) పానిపట్ యుద్ధం తర్వాత
బి) మైసూర్ యుద్ధం తర్వాత
సి) సిపాయిల తిరుగుబాటు తర్వాత
డి) ప్లాసీ యుద్ధం తర్వాత

**103. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ బెంగాల్‌లో తమ వర్తక స్థావరాలు నెలకొల్పే సమయంలో భారత్‌ను పాలిస్తున్న మొఘల్ చక్రవర్తి ఎవరు?**
ఎ) ఔరంగజేబ్ బి) జహంగీర్
సి) అక్బర్ డి) షాజహాన్

**104. అవధ్‌లో అర్ధ స్వతంత్ర రాజ్య స్థాపకుడు?**
ఎ) షుజా ఉదౌలా బి) సాదత్ ఖాన్
సి) నాదిర్ షా డి) సఫ్దర్ జంగ్

**105. ఔరంగజేబ్ కాలం (1672)లో ఆంగ్లేయులపై దిగుమతి పన్ను విధించిన బెంగాల్ గవర్నర్ ఎవరు?**
ఎ) షుజా ఉద్దౌలా
బి) ముర్షీద్ ఖులీఖాన్
సి) హైదర్ జంగ్
డి) షయిస్తా ఖాన్

**106. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.**
1. ఔరంగజేబ్ కాలంలో ముర్షీద్ కులీ ఖాన్ బెంగాల్ గవర్నర్‌గా నియమితుడయ్యాడు
2. ఆంగ్లేయులు మొఘల్ చక్రవర్తి అనుమతితో 1700 నాటికి కలకత్తాలో ఫోర్ట్ విలియం కోటను కట్టుకున్నారు
3. ఔరంగాజేబ్ తదనంతరం వచ్చిన మొఘల్ చక్రవర్తులు అంతా సమర్థులు కాకపోవడంతో బ్రిటిష్ వారు స్వతంత్రంగా వ్యవహరించడం ప్రారంభించారు

ఎ) 1 బి) 2
సి) 1, 3 డి) 1, 2, 3

**107. కింది యుద్ధాలకు సంబంధించి ఏ రెండు జతలు సరైనవో గుర్తించండి.**
1. 1767–69 : తొలి ఆంగ్లో–మరాఠా యుద్ధం
2. 1790–92 : మూడో ఆంగ్లో–మైసూర్ యుద్ధం
3. 1824–26 : మొదటి ఆంగ్లో – బర్మా యుద్ధం
4. 1845–46 : రెండో ఆంగ్లో – సిక్కు యుద్ధం

ఎ) 2, 4 బి) 3, 4
సి) 1, 2 డి) 2, 3

**108. ఔరంగజేబ్ మరణానంతరం 1707లో బెంగాల్‌లో స్వతంత్రం ప్రకటించుకున్న గవర్నర్ ఎవరు?**
ఎ) మీర్ ఖాసిం
బి) ముర్షీద్ కులీ ఖాన్
సి) సిరాజ్ ఉద్దౌలా
డి) హైదర్ జంగ్

**109. బెంగాల్ గవర్నర్ సిరాజ్ ఉద్దౌలా ఫోర్ట్ విలియంను ఎప్పుడు ఆక్రమించుకున్నారు?**
ఎ) 1756, జూన్ 20
బి) 1717, జూన్ 20
సి) 1707, జూన్ 20
డి) 1746, జూన్ 20

**110. సిరాజ్ ఉద్దౌలా కలకత్తాను ఆక్రమించుకున్న తర్వాత కలకత్తాకు ఆయన పెట్టిన పేరు?**
ఎ) సిరాజ్ బాద్ బి) అలీ నగర్
సి) హైదర్ నగర్ డి) పైవేవీ కావు

**111. కింది చక్రవర్తులు వారు నిర్మించిన కట్టడాలను సరిగా జతపరచండి.**
1. అక్బర్ — ఎ. జామా మసీదు
2. జహంగీర్ — బి. రబియా చౌరాని
3. షాజహాన్ — సి. ఆగ్రా కోట
4. ఔరంగజేబ్ — డి. ఇతిమద్దౌలా సమాధి

ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**112. బెంగాల్‌లో బ్రిటిష్ పాలనను స్థాపించిన ఘనత ఎవరికి చెందుతుంది?**
ఎ) విలియం బెంటిక్
బి) కారన్ వాలిస్
సి) లిట్టన్
డి) రాబర్ట్ క్లైవ్

**113. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎప్పటి నుంచి బ్రిటిష్ ఇండియా చట్టసభ అయ్యింది?**
ఎ) 1813 బి) 1773
సి) 1861 డి) 1858

**114. వారన్ హేస్టింగ్స్ 1781లో కింది ప్రదేశాల్లో ఎక్కడ ఒక మదర్సాను ప్రారంభించాడు?**
ఎ) కలకత్తా బి) ఢిల్లీ
సి) సీరంపూర్ డి) లక్నో

**115. ఐరోపా దేశాల సైన్యం మాదిరిగా ఆధునిక, క్రమశిక్షణ కలిగిన సైన్యాన్ని తయారు చేసేందుకు ప్రయత్నించిన నవాబు ఎవరు?**
ఎ) సిరాజ్ ఉద్దౌలా బి) మీర్ ఖాసిం
సి) మీర్ జాఫర్
డి) ముర్షీద్ కులీఖాన్

**116. కింది వాక్యాలను గమనించి సరైనవి గుర్తించండి.**
1. లార్డ్ ఇర్విన్ భారతదేశానికి దీర్ఘకాలం పాటు బ్రిటిష్ గవర్నర్ జనరల్, వైస్రాయ్‌గా కొనసాగారు
2. ఆంగ్లేయులు మొదటిసారి భారతదేశంలోని సెయింట్ జార్జ్ కోటను తమ రక్షణ స్థావరంగా చేసుకున్నారు
3. అక్బర్ చక్రవర్తి ఆంగ్లేయులకు మొదటిసారి సూరత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చాడు

ఎ) 1, 2, 3 బి) 1
సి) 2, 3 డి) 3

**117. హైదర్‌జంగ్ తర్వాత బెంగాల్‌ను పాలించిన అలీవర్ది ఖాన్ అసలు పేరు?**
ఎ) మహ్మద్ అలీ ఖాన్
బి) మీర్ మహ్మద్
సి) సిరాజుద్దీన్
డి) సుబాన్ అలీ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 90.బి | 91.సి | 92.బి | 93.బి |
| 94.సి | 95.ఎ | 96.బి | 97.సి |
| 98.డి | 99.ఎ | 100.ఎ | 101.ఎ |
| 102.సి | 103.డి | 104.బి | 105.డి |
| 106.డి | 107.డి | 108.బి | 109.ఎ |
| 110.బి | 111.ఎ | 112.డి | 113.సి |
| 114.ఎ | 115.బి | 116.ఎ | 117.బి |

కళ్యాణ్ గౌడ్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్